

# సగటు ఆడది

★


రచన :

శ్రీ బి. ఉమామహేశ్వరరావు


ఎప్పటిలా గోవిందనామ స్మరణం చేస్తూ దేవాలయం మెట్ల దగ్గరకు వచ్చాడు అనంతం. కఱ్ఱ నేలమీద జాగ్రత్తగా ఆన్చి తను రోజూ కూర్చుండే చోటుకు చేరాడు. చింకి చొక్కా, అతుకుల పంచె సర్దుకుంటూ కూర్చున్నాడు. ఈ రోజు కాస్త ముందుగా వచ్చి కూర్చున్నాడు. కారణం ఏకాదశి. ముందు చిప్ప పెట్టుకున్నాడు. వచ్చిపోయే యాత్రికులవైపు ఒకసారి నిదానించి చూశాడు. మీద మెట్లనుండి వస్తూ కనిపించింది. ఆమెను చూచి ఉలిక్కిపడ్డాడు అనంతం. ఆమె ఎవరో కాదు తన భార్య వైదేహి. ఇరవై సంవత్సరాలు పైబడింది. అయిన సంశయం పడకుండా పోల్చగలిగాడు. 'అవును ఇరవై సంవత్సరాలు కాదు. అరవై సంవత్సరాలు తరువాతనైన గుర్తుపట్టగలను. నాకు ఆ నమ్మకం వుంది.' అనుకున్నాడు అనంతం.

ఇరవై సంవత్సరాల క్రిందటి సంఘటన ఒక్కసారి మెరుపులా గుర్తుకు వచ్చింది అనంతానికి.

◆ ◆ ◆

'ఛీ! నీచుడా, నీవు విద్యాధికుడవు అనుకున్నాను.'

'నోర్ముయ్! ఎంత బరితెగించావ్! నాకే సమాధానం చెబుతావా?'

'ఏం తాగి తందనాలు ఆడుతున్నావు నువ్వు, నేను సమాధానం ఇస్తే తప్పా!'

'మళ్ళా నోరు ఎత్తితే ఏంచేస్తానో తెల్సా!'

'తెలుసు నాలుగు తన్నుతావ్ అంతకన్న ఏంచేస్తావ్, నువ్వెంతో సంస్కారవంతుడవు అనుకున్నాను.'

'నోర్మూయ్! మళ్ళా మాట్లాడుతున్నావ్ నిన్నేం చేస్తానో చూడు.'

'కొట్టు ఇంకా కొట్టు, నన్ను చంపు, అప్పుడు నీ కోరిక తీరుతుంది.'

'ఇంకా చాలదా!'

'అమ్మో, బాబోయ్, నాయనోయ్, ఆగు ఇంక అడుగు ముందుకు వేశావో జాగ్రత్త!'

'ఏం తిరగబడ్తావా నామీదకే, ఇంకా ఇక్కడ ఒక్కక్షణం వుండడానికి వీల్లేదు గెటౌట్!'

'సరే ఇప్పుడే బాబును తీసుకొని పోతున్నాను.

నన్ను కొట్టినందుకు పదింతలు అనుభవిస్తావ్. కట్టుకున్న దానిని మనిషిగా చూడలేని నీవు మనిషివేనా నీ ముఖం చూస్తే పాపం.'

అనంతానికి ఆ మాటలు ఒక్కసారి చెవిలో మారుమోగాయి. ముఖం వైదేహికి చూపించకుండా తప్పించుకుపోవాలని అనుకున్నాడు. అప్పటికే మించిపోయింది. ఆమె కూడ అటువైపే వస్తుంది. మరి తప్పలేదు ముఖం దించుకున్నాడు. చిప్పలో డబ్బులు వేస్తూ చేతిమీద నున్న పచ్చబొట్టు చూసింది.

'అనంతం అవును నా అనంతమే. గెడ్డం, మీసం ఎంత మారినా నే పోల్చగలను. నా అనంతం! ఇదే పచ్చబొట్టు' అంది వైదేహి.

ఆ మాటలు వింటూనే అనంతం మెట్లుదిగి గబగబ ముందుకు పోయాడు. చేతికర్ర లేకపోయినా ముందుకు తొందరగా నడుస్తూ ముందుకు పోతున్నాడు.

'ఏమండీ ఆగండి! నేను వైదేహిని.'

'ఎవరు నువ్వు నీకేం పిచ్చి పట్టిందా?'

'లేదండి నాకు పిచ్చిలేదు. మీరులేక గత ఇరవై సంవత్సరాలు పిచ్చిదాన్నై పోయాను. ఇప్పుడే ఆ పిచ్చి పోయిందండి ఇప్పుడైనా చెప్పండి.'

'ఇప్పుడే కాదు. ఎప్పుడూ చెప్పలేను. ఏనాడైతే నా చేతులతో నిన్ను పశువులా బాదానో ఆనాడే...ఆనాడే...'

'లేదండి నేనే పాపిష్టిదాన్ని. కోపంతో ఏవో అన్నాను. ఆవేశంలో మిమ్మల్ని పోగొట్టుకున్నాను. నన్ను క్షమించండి.'

'లేదు, క్షమించవలసింది నువ్వే దురభ్యా

Grams: "SHIVAJITEX" Phone: 23616




**T. MARIMUTHU**
Handloom Weaving Factory
SELLUR, MADURAI - 625 002.

టి. మారిముత్తు
హేండ్ లూమ్ వీవింగ్ ఫ్యాక్టరి,
సెల్లూర్ : : మధురై - 625 002.



EMPIRE...

WASHING MACHINES!!

The latest Empire Washing Machine Based on Foreign Technology.

★ Suitable for Single phase operation.

★ Guarantee for 12 Months against any Manufacturing Defect.

Manufacturers:

**Empire Industries**

(BEHIND THEATRE GEETHALAYA)

Gandhipuram :: Coimbatore-641 012.


సాలకు లోనైన నేను నీకు భర్తను కాను, రాక్షసుడను. నరరూప రాక్షసుడను.'

'కాదండీ. మీరు ఎన్ని చెప్పినా మీరు నా భర్త, మీ సేవచేసే భాగ్యం నాకు కల్పించండి.'

'వద్దు వైదేహీ వద్దు! ఎప్పుడో గుండె చంపుకొని బ్రతుకు గడుపుతున్నాను. ఇంకా నీతో బ్రతుకలేను. నీ మంచితో నన్ను... నన్ను...వద్దు. ఇంకా వద్దు, ఈ పాపాత్ముడ్ని ఇలాగే బ్రతకనీ!'

'నాకోసం కాకపోయినా మన బాబుకోసం కనీసం వాడికోసం, మన రాము ఎంత ప్రయోజకుడు అయ్యాడో తెలుసా. వుండండి వాడిని పిలుస్తాను వాడిని చూసి మురిసిపోదురు.'

'వద్దు వైదేహీ వద్దు, వాడిని పిలవద్దు.'

'అంతమాట అనకండి!'

'అవును ఇన్నాళ్ళు తెలియని నేను యిపుడు వాడితో ఏమని చెప్పుకోను. వాడి తల్లిని హింసించి కన్న పాపానికి కూడ బాధ్యత మరచిన నేను, నా ముఖాన్ని ఎలా చూపించను.'

'ఏమి చేసినా వాడు మీ కొడుకే! వాడు మీ కోసం...మీ కోసం రామూ...రామూ!'

'అయ్యో యిక్కడే మీ నాన్నను, ఇప్పుడే చూశాను. ఏరీ...ఏరీ...'

'పోనీలే అమ్మా బరువు బాధ్యత తెలియని ఆ నీచుడిని ఇపుడు మనం ఎందుకు చూడాలి.'

'నోర్ముయ్! మీ నాన్నను ఏమన్నావ్!'

'అవునమ్మా ఇరవై సంవత్సరాలుగా కనిపించని ఆ నీచుడు యిపుడు యిక్కడ ఎలా వుంటాడు!'

'ఆమాటేరా, తాను చెప్పి తప్పుకున్నాడు.'

'అమ్మా!'

'నిజంరా నిజం! ఇరవై సంవత్సరాలుగా ముఖం తెలీని నేను వాడిని ఏమని పిలవగలను. మీ మంచితో నాకు అనుక్షణం గుండె తరుక్కుపోతుంది అని చెప్పారురా బాబు!'

'అమ్మా!'

'ఇప్పుడు ఇక్కడే నేను చూశాను. ఎంత అభాగ్యురాలిని నేను. కనిపించిన నా దైవం కళ్ళ ఎదుటే మాయమయింది. ఓ దేవుడా నీ వెంత దయమాలినవాడవు.'

'ఏడవకు అమ్మా ఏడవకు! నీవు సగటు మనిషివే! నాడు నేడు ఆడదాని బ్రతుకు ఒకేలాగే వుంది. ఊరుకో అమ్మా!'